నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023 | SIDDIPET | పేజీలు : 12 PAGES



## నేడు జిల్లాకు జనహృదయ నేత

- చేర్యాలలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలి
- నెరవేరనున్న చేర్యాల ప్రజల ఆకాంక్షలు
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టీఎస్ ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రాజయ్య
- భారీ జన సమీకరణకు పెద్ద ఎత్తున సన్నాహాలు
- సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

10

*చేర్యాల, నవంబర్17: గులాబీ దళపతి, బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం జిల్లాకు రానున్నారు. చేర్యాలలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. చేర్యాలలోని మార్కెట్ యార్డు పక్కన సభాస్థలిని ఏర్పాటు చేశారు.*

# కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే

- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసే బాధ్యత గజ్వేల్ నియోజకవర్గ ప్రజలదే
- నేడు దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ
- అప్పుడు ఎట్లుండే గజ్వేల్ ప్రాంతం...ఇప్పుడు ఎట్లయ్యింది
- సీఎం కేసీఆర్ రాకతో మీ గౌరవం పెరిగింది
- ప్రభుత్వం ఏర్పడగానే అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- జగదేవ్‌పూర్, మర్కూక్, కుకునూర్‌పల్లి రోడ్‌షోల్లో పాల్గొన్న మంత్రి
- పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు, నాయకులు,కార్యకర్తలు

12

## సీఎం కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి

**కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతి తప్పదని** ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్, మర్కూక్, కుకునూర్‌పల్లి మండల కేంద్రాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటేస్తే జనం మోసపోవడం ఖాయమన్నారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసే బాధ్యత గజ్వేల్ నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. పదేండ్ల కిందట ఎట్లుండే ఈ ప్రాంతం...ఇప్పుడు ఎట్లయ్యిందో ప్రజలు తేడా గమనించాలని కోరారు. కేసీఆర్ రాకతో మీ గౌరవం, విలువ, ప్రతిష్టలు పెరిగాయన్నారు. రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ పాలనలో నేడు తెలంగాణ దేశానికే ధాన్యాగారంగా మారిందని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. 24గంటలు విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా, మూడు గంటల విద్యుత్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. నాడు గతుకుల గజ్వేల్...నేడు బతుకుల గజ్వేల్‌గా మారిందన్నారు. మూడోసారి అధికారంలోకి రాగానే కల్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, రైతుబంధును పెంచుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

- గజ్వేల్ / మర్కూక్/ జగదేవ్‌పూర్/ కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 17



జగదేవ్‌పూర్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు



శుక్రవారం కుకునూరుపల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, హాజరైన ప్రజలు

# ఆశీర్వదించాలి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే
- బీజేపీకి ఓటేస్తే మోటర్లకు మీటర్లు తప్పవు
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిందేమీలేదు
- మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- రాయపోల్‌లో భారీ రోడ్‌షో

10

**ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్** ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు కోరారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం సాయంత్రం రాయపోల్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే విద్యుత్ కష్టాలు తప్పవని, బీజేపీకి ఓటేస్తే మోటర్లకు మీటర్లు పెట్టడం ఖాయమన్నారు. మాయమాటలు చెప్పి దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిందేమీలేదన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పదికి పది సీట్లు బీఆర్ఎస్‌ను గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు.

- రాయపోల్, నవంబర్ 17





రాయపోల్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, హాజరైన ప్రజలు

# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే

- దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం
- పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలి
- ఢిల్లీకి గులామూలం కావద్దు
- ప్రతిపక్షాలకు ఓటుతో సమాధానం చెప్పాలి
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత
- దుబ్బాక మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం

11



దుబ్బాక మండలం ఆకారంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ